నర్మెటలో మహాలక్ష్మి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న నర్సింహారెడ్డి

కాంగ్రెస్ చేతుల్లో 'మహాలక్ష్మి' పత్రాలు

నర్మెటలో అధికారుల ప్రొటోకాల్ ఉల్లంఘన

జనగామ, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎంపికైన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అర్హత పత్రాలను అందించాలి.. కానీ, జనగామ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నీ తామై అధికార దర్పంతో వ్యవహరిస్తున్న తీరు జిల్లాలో చర్చనీయాంశమైంది. ప్రొటోకాల్ పాటించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం.. అవేమీ పట్టించుకోకుండా స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతికి ప్రభుత్వ పత్రాలు ఇచ్చి పంపిణీ చేయించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు నర్మెట మండల కేంద్రంలోని ఓ రేషన్ షాపులో డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి చేతుల మీదుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పంపిణీ చేయడం వివాదాస్పదంగా మారింది. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరితే స్థానిక ఎంపీడీవో ద్వారా రేషన్ దుకాణాలకు పత్రాలను పంపిం చాం.. వాటి పంపిణీ పర్యవేక్షణ, ప్రొటోకాల్ వాళ్లే చూడాలి.. వాటితో మాకేం సంబంధం లేదని చెబుతున్నారు.

బాలాజీనగర్ గణేశ్ మండపం వద్ద దీపోత్సవంలో భక్తులు

బాలాజీనగర్‌లో ఘనంగా దీపోత్సవం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 14 : గణపతి నవరాత్రి వేడుకలు జిల్లాలో వైభవంగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్, జ్యోతినగర్, గుండ్లగడ్డ, సంజయ్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, వీవర్స్ కాలనీలో ఉత్సవ కమిటీలు శనివారం మహా అన్నదానం నిర్వహించాయి. బాలాజీనగర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఓం, స్వస్తిక్, శివలింగం ఆకృతిలో దీపోత్సవం నిర్వహించారు. మల్లయ్య, అంబటి అంజయ్య, గుణవర్ధన్, ఐలయ్య, శ్రీనివాస్, గోపగోని ప్రభాకర్ పాల్గొన్నారు.

అలీంపూర్‌లో బాల గణపతి నిమజ్జనం

బచ్చన్నపేట : మండలంలోని అలీంపూర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అర్చకుడు సత్యనారాయణ గణపతికి పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు భార్గవ్, రాకేశ్, ధనుష్, గణేశ్ నేతృత్వంలో బాల గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో టిల్లు, బిన్ను, నరేశ్ పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి కల్యాణోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా
- జిల్లా వ్యాప్తంగా గణపతి మండపాల్లో భక్తుల పూజలు, అన్నదానాలు

జనగామలో జరిగిన గణపతి కల్యాణోత్సవంలో, పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని గణేశ్‌వాడ బొర్రెంకయ్య దేవాలయంలో శనివారం నిర్వహించిన గణపతి కల్యాణోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఆలయానికి అనుబంధంగా షెడ్డు నిర్మించాలన్న ఉత్సవ కమిటీ విజ్ఞప్తి మేరకు వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి తన సొంత ఖర్చుతో షెడ్డు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. వీవర్స్‌కాలనీ భక్త మార్కండేయ ఆలయంలో కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్నదానంలో ఎమ్మెల్యే పల్లా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, కౌన్సిలర్లు బండ పద్మ, సురేశ్‌రెడ్డి, దయాకర్, బీఆర్‌ఎస్ నాయకులు చిదురాల గణేశ్, ఎనగందుల కృష్ణ, బిట్ల శంకర్, బేతి వెంకన్న, కొండ మల్లికార్జున్, మల్లేశ్, బైరినాథ్, ఉదయ్, గుర్రం ఉపేందర్, సాకేత్ పాల్గొన్నారు. గుండ్లగడ్డలో పురోహితులు రామశర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పంతులు ప్రభాకర్‌రావు, పుట్ట రామకృష్ణ, పుట్ట రఘు, పంతులు రామేశ్వరి, పుట్ట నాగమణి, చుంచు రేణుకా దేవి, హైమావతి, పుట్ట కవిత పాల్గొన్నారు.

రఘునాథపల్లిల్లో..

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని గణపతి మండపం వద్ద మల్కాపురం మానస అన్వేష్ గౌడ్, గౌడ వీధిలో కరీంకొండ ప్రదీప్‌కుమార్ పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, మాజీ సర్పంచ్ మహ్మద్ బాషుమియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి దంపతులు, యూత్ నాయకులు రంగు రాజు గౌడ్, కోళ్ల రాజు గౌడ్, హరీశ్‌గౌడ్, కిరణ్ కీర్తన గౌడ్, కోళ్ల సాయికుమార్, కరిమికొండ భాస్కర్ పద్మ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : బొజ్జ గణపయ్యకు భక్తులు తీరొక్క నైవేద్యాలు సమర్పిస్తున్నారు. విఘ్నాలు తొలిగి అందరూ సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూ గణపతి మండపాల వద్ద పూజలు చేశారు. మహిళలు గౌరీ వ్రతాలు, కుంకుమార్చన చేశారు. ఆర్టీసీ కాలనీలో గౌరీ పూజ చేయగా, మోడల్ కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు నిర్వహించారు. 21 రకాల ఆకు కూరలు, కూరగాయలతో మాలలు చేసి గణనాథుడికి ధరింప చేశారు. ప్రకృతి పట్ల గౌరవం, ఆరాధన శాకంబరీ పూజా విధానం అని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె సో మన్న తెలిపారు. శ్రావణ్ కుమార్, దాంశెట్టి సోమేశ్వర్, కమల, శ్రావ్య, అంబికా, శిరీషా తెలిపారు. సాగరంలో గణనాథుడికి పూజలు చేసి అన్నదానం చేశారు. కూనూరులో పోతులూరి వీరబ్రహ్మం వారి బుర్రకథను కళాకారులు ప్రదర్శించారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. స్థానిక ఎస్సై నైనాల నగేశ్ ముఖ్యఅతిథిగా హాజరై గణనాథుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, తీగుళ్ల భూపతిరెడ్డి, గుర్రాల దయాకర్‌రెడ్డి, ప్రభాకర్, తాండ్ర వెంకట్ రెడ్డి, గోపగోని సుదర్శన్, కాశెట్టి బాలు, కాసాని అంజనేయులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గణపతికి పూజలు చేశారు. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి హాజరయ్యారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈదునూరి రాంచంద్రారెడ్డి, నడదెచల్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి, గోలి ఉప్పల్‌రెడ్డి, ఈదునూరి నర్సింహారెడ్డి, నడవదె వెంరట్‌రెడ్డి, యాదవరెడ్డి పాల్గొన్నారు

చిల్పూరులో ..

చిల్పూరు : మండల కేంద్రంలోని గణపతి మండపంలో ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ గణపతి నిమజ్జనాన్ని ప్రశాంతంగా కొనసాగించాలని కోరారు. పోలెపల్లి రం జిత్‌రెడ్డి, నారగోని రాజుగౌడ్, గొల్లపల్లి వాసు, రా ములు, సాంబరాజు, విష్ణు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో గణనాథుడికి పూజలు

జఫర్‌గఢ్‌లో పూజలు చేస్తున్న మహిళలు

నర్మెటలో అన్నదానం చేస్తున్న ఎస్సై నగేశ్

లబ్ధిదారులకు సబ్సిడీ వంటగ్యాస్ పత్రాల పంపిణీ

బచ్చన్నపేట, సెప్టెంబర్ 14: తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకంలో రాష్ట్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తున్నదని ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం మంజూరు లేఖలను మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అందజేశారు. దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహాచారి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోడూరు మహాత్మాచారి, నాయకులు బాలకిషన్ గౌడ్, ఎల్లయ్య, రమేశ్, బాలరాజు పాల్గొన్నారు

సబ్సిడీ వంటగ్యాస్ మంజూరు పత్రాలు ఇస్తున్న అధికారులు

పాలకుర్తిలో..

పాలకుర్తి : మహాలక్ష్మి పథకంలో భాగంగా తెల్లరేషన్ కార్డున్న వారికి రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్న నేపథ్యంలో శనివారం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రేషన్ షాపు వద్ద లబ్ధిదారులకు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మగాని రమేశ్‌గౌడ్ వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఎస్ రవీందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 14: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం కోరారు. మండల కేంద్రంలో ఆయన శనివారం మాట్లాడారు. ప్రైవేట్ స్కూళ్లపై తల్లిదండ్రులు ఆసక్తి చూపుతూ తమ పిల్లలను పంపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని పేర్కొన్నారు. దీనిపై ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు దృష్టి సారించి అడ్మిషన్లు పెంచాలని ఆయన కోరారు.

గణపతుల నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరపాలి

కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, వరంగల్ సీపీ అంబర్‌కిశోర్‌ఝా

నెల్లుట్ల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

లింగాలఘనపురం, సెప్టెంబర్ 14 : గణపతుల నిమజ్జనోత్సవంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా, డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. ఈ నెల 16న మండలంలోని నెల్లుట్ల చెరువు వద్ద జరిగే గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, పోలీసు అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. వరుస క్రమంలో వాహనాలు వచ్చేలా నియంత్రించాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గణపతుల నిమజ్జన ప్రాంతంలో ఎక్కువ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు తగినట్లు సిబ్బందిని నియమించాలని, విద్యుత్ సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. బారికేడ్లను నిర్మించి, తెప్పలను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, ట్రాన్స్‌కో సీఈ వేణుమాధవ్, డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏఈ శంకరయ్య, తహసీల్దార్ వినయలత, ఆర్ఐ కిశోర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్టేషన్‌ఘన్‌పూర్ శివారులోని పుట్టలమ్మ కుంట వద్ద గణపతి నిమజ్జనానికి ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులకు అవాంతరాలు లేకుండా విద్యుత్ సౌకర్యంతోపాటు తెప్పలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గట్టు మంజుల, లైన్‌మెన్ శ్రీధర్, జీపీ సిబ్బంది నీల శ్రీనివాస్, కుంభం రాజు, ఎడ్ల రాజు, పొన్న రమేశ్, దామేర రవి, కుంభం తిరుపతి పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం మన జాతీయ భాష

హిందీ భాష దినోత్సవంలో ఉపాధ్యాయులు

జనగామ, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో హిందీ అధ్యాపకుల ఆధ్వర్యంలో శనివారం హిందీ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ ప్రముఖ కవి గోస్వామి తులసీదాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జైమోన్ థామస్ మాట్లాడుతూ హిందీ జాతీయ భాష అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకని పేర్కొన్నారు. మనదేశంలో ఎక్కువ మంది మాట్లాడేది హిందీ భాష అని హిందీ నేర్చుకుంటే దేశంలో ఎక్కడైనా భాషా సమస్య లేకుండా అలవోకగా సంచరించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు హిందీలో కవితలు, నాటికలు, ఉపన్యాసాలు కార్యక్రమంలో పాఠశాల పీఆర్వో రంగరాజు ప్రసాద్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, నవీన్, రేష్మా, స్వాతి, మేఘన, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

విష జ్వరంతో చిన్నారి మృతి


తనూశ్రీ (ఫైల్)

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 14 : మండలంలోని ఒబులాపూర్‌కు చెందిన చిన్నారి వంగాల తనూశ్రీ(4) విష జ్వరంతో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగాల దయాకర్, శారద దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. చిన్న కుమార్తె తనూశ్రీ నాలుగు రోజులుగా జ్వరంతో బాధ పడుతుండడంతో చికిత్స నిమిత్తం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రి లో చేర్పించారు. జ్వరం తగ్గక పోవడంతో తనూశ్రీ శనివారం మృతి చెందిందని తల్లితండ్రులు విలపిస్తూ తెలిపారు. చిన్నారి మృతి సమాచారం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు ఎం నర్సింగం, నాయకులు మామిడాల సోమనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, మహేందర్, కుమారస్వామి ఉన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : సీపీఎం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 14: ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను శనివారం వారు పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బచ్చన్నపేట దవాఖానను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసినా తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది లేరన్నారు. రాత్రి వేళలో డ్యూటీ డాక్టర్లు లేకపోవడంతో రోగులు ప్రైవేట్ దవాఖానలకు వెళ్తున్నారని వివరించారు. సీసీ కెమెరాలు లేవని, ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదన్నారు. దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, అన్నెబోయిన రాజు,తాడెం రాములు, గంగరబోయిన సమ్మయ్య, బోదాస్ సుధాకర్, గుండె రవి, నర్సింహస్వామి, కిష్టయ్య పాల్గొన్నారు.

సత్కరిస్తున్న నాయకులు

జయంత్‌బాబుకు సత్కారం

జనగామ రూరల్, సెప్టెంబర్14 : ఇటీవల వరంగల్ నిట్ నుంచి డాక్టరేట్ అందుకున్న మండలంలోని పెంబర్తికి చెందిన చీటూరు జయంత్‌బాబును పలువురు అభినందించారు. శనివారం మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్ సత్కరించారు. మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ్రు సిద్ధులు, గొలుపుల దుర్గాచలం, సంకటి యాదగిరి, దేవరబోయిన రాము యా దవ్, నీర్మాల యాదయ్య పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై ఎన్‌సీసీ అవగాహన

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 14 : ప్రపంచ ప్రాథమిక చికిత్స దినోత్సవం సందర్భంగా ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మండలంలోని చాగల్లులో శనివారం సదస్సు నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి శాంతి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స ప్రాధాన్యతను ఎన్‌సీసీ క్యాడెట్స్ వివరించారని పేర్కొన్నారు. వైద్య పరిజ్ఞానం లేకపోయినా అందుబాటులో ఉన్న పరికరాలతో ప్రథమ చికిత్స చేసి, సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 14 : ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలని మండలంలోని ఖిలాషాపురానికి చెందిన రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. ఈ మేరకు శనివారం మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. రైతులు మాట్లాడుతూ జాఫర్‌గూడెం వెళ్లే దారి గుంతలమయంగా మారిందన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్ అండ్‌బీ డీఈకి ఫోన్ చేసి వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి, లింగాల ఘన్‌పూర్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేశ్, ఖిలాషాపురం మాజీ సర్పంచ్ అల్లిబిల్లి నర్సయ్య, బక్క యాదగిరి, బక్క మల్లేశ్, ఉమ్మ గోని రాజు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న వార కల్యాణం

స్వామివారి కల్యాణంలో అర్చకులు

చిల్పూరు, సెప్టెంబర్14 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. హనుమకొండకు చెందిన రామానుజం-సింధు, సరళ, లక్ష్మణ్, రాహుల్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈవో మోహన్‌బాబు, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మి-మోహన్‌చారి దంపతులు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు పాల్గొన్నారు.

పాస్టర్స్ సంఘం మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, సెప్టెంబర్ 14: పాస్టర్స్ సంఘం మండల కమిటీని శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుపెల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా.గందమాల డానియెల్, జనరల్ సెక్రటరీగా నల్ల సుకుమార్, సహాయ కార్యదర్శిగా బొల్లేపల్లి వెంకట్, కోశాధికారిగా కొండ థామస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు పాస్టర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

విజేతలకు పతకాలు అందిస్తున్న అతిథులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 14 : మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యానికి క్రీడలు దోహదపడుతాయని ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ అమెరికా అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలయేసు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించగా, డీఈవో రాముతో పాటు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జేసురాజ్ సూసాయప్పన్, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, పూర్వ క్రీడాకారుడు కాసారపు ధర్మారెడ్డి, కాడబోయిన గణేశ్, ఇనుములు నాగరాజు, బోనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, దామెర అనిల్ పాల్గొన్నారు

ఆలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

చిల్పూరు,సెప్టెంబర్ 14 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 229లోని భూమిలో హద్దురాళ్లను కొందరు తొలగించగా శనివారం దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ మేరకు నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిశీలకులు వెంకటలక్ష్మి, ఆలయ ఆన్‌చార్జి ఈవో సల్వాది మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, పరిశీలించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దేవాలయ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

ఉత్సవ కమిటీలకు రూ.4.6 లక్షలు వితరణ

లింగాలఘనపురం, సెప్టెంబర్ 14 : వినాయక చవితి వేడుకల సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శనివారం దర్శించుకుని పూజలు చేశారు. ఉత్సవ కమిటీలకు రూ.4.6 లక్షలను అందించారు. వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నదానం, ప్రసాద వితరణలతో వేలాది మందికి భోజనం లభిస్తుందన్నారు. మండపాలతో అలంకరణ, పూజా సామగ్రి క్రయవిక్రయాలతో వందలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి శివకుమార్, కీసర దిలీప్‌రెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్, నీలం మోహన్, దూసరి గణపతి, బొల్లంపెల్లి నాగేందర్, గుర్రం బాలరాజుగౌడ్, బూడిద రాజయ్య, కాటం కుమార్, బుషిగంపల ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ ప్రగతి

విద్యార్థినికి పట్టా అందిస్తున్న విజయ్ పాల్‌రెడ్డి

జనగామ రూరల్, సెప్టెంబర్14 : దేశ ప్రగతి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ఈ నేపథ్యంలో పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయి ఎదగాలని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యశ్వంతాపూర్‌లోని కళాశాలలో 23వ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను అన్ని రంగాల్లో చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ విద్యాసంస్థల డైరెక్టర్ నారాయణరెడ్డి, నరేశ్‌రెడ్డి, అభిజిత్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్లు అల్లంకి సన్యాసిరావు, అజిమ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 14 : మండలంలోని లింగంపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ ర్యాలీ నిర్వహించారు. పోషకాహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి శరత్, ఏఎన్‌ఎం జ్యోతి పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సూచనలిచ్చారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కమల, రమ, ఆశ కార్యకర్తలు కేజియా, లత పాల్గొన్నారు.

రహదారిపై గుంతలను పూడ్చిన పోలీసులు


రోడ్డుపై గుంతలను పూడ్చివేయిస్తున్న పోలీసులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 14 : రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో పోలీసులు స్పందించి సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకి వెళ్తే.. స్టేషన్ ఘన్‌పూర్-కొత్తపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను కొత్తపల్లి, తాటికొండ గ్రామాల పోలీస్ కానిస్టేబుళ్లు కుమారస్వామి, శ్రీనివాస్ స్థానిక సీఐ జీ వేణు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఏసీపీ భీంశర్మ, సీఐ వేణు శనివారం మట్టితో రహదారిపై గుంతలను పూడ్చివేయించారు. వాహనదారుల సమస్య పరిష్కారం కావడంతో పోలీసు అధికారులను, కానిస్టేబుళ్లను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 14 : మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన కొడారి రాజ్‌కుమార్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శనివారం మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ మారపాక రవి, కోఆర్డినేటర్ పసునూరి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య, మాజీ ఉప సర్పంచ్ నాయిని నరేశ్, నాయకులు ధనుంజయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427
★Walk in Interview for Assistant Security Officer, Security for CCTV Monitoring. Cont: 7337313271, 9949499959
NTW-000
★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-000

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

CHANGE OF NAME
I, ABDUL MASOOD MOHD Date of Birth 10-06-1970 (New Name) previously called ABDUL MASOOD D.O.B.: 10-06-1968 (Old Name) and Residing at H.No 15-2-368, Rangampeta, Warangal District-506 007, Telangana, ndia,, and solembly declare,

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

EDUCATION

★గీజుబాయ్ సెట్విన్ వారి PPTTC దసరా ట్రైనింగ్ ప్రోగ్రాం ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా సర్టిఫికెట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-14951

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565